హైదరాబాద్ వార్త



# పదికి రెడీ..

**నేటి నుంచి టెన్త్ వార్షిక పరీక్షలు**
**గ్రేటర్ వ్యాప్తంగా 790 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**
**హాజరుకానున్న 1,66,457 మంది విద్యార్థులు**
**ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30వరకు ఎగ్జామ్**



హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: నేటి నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలకు అధికారులు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా సిసి కెమరాల నిఘా మధ్య అత్యంత పకడ్బందీగా పరీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో పరీక్షాకేంద్రంలో 200నుంచి 240మంది పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశారు. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షా హాల్‌లోకి మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులను నిషేదించారు. గ్రేటర్‌లోని హైదరాబాద్ రంగారెడ్డి, మల్కాజ్‌గిరి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 1,66,457మంది విద్యార్థుల పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందుకు 790 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 344 కేంద్రాల్లో 72,114 మంది విద్యార్థులు, రంగారెడ్డి జిల్లాలో 226 కేంద్రాల్లో 50,303 మంది విద్యార్థులు, మేడ్చల్, రంగారెడ్డిలో 220 కేంద్రాల్లో 44,040మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఒక్కో కేంద్రంలో పదిమంది చొప్పున ఇన్విజిలేటర్లు, పరీక్షాకేంద్రానికొక ఛీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులను కేటాయించారు. సిట్టింగ్ ఫ్లయింగ్ స్కాడ్‌లను ఏర్పాటు చేశారు. కాగా పదోతరగతి పరీక్షలను ప్రభుత్వం 11పేపర్ల నుంచి 6పేపర్లకు కుదించింది. పరీక్షలు రాసే విద్యార్థు మాత్రం ఆరురోజుల్లో ఏడు పేపర్లు రాయాల్సి ఉంటుంది. ఈనెల 10న సామాన్యశాస్త్రం పరీక్ష రోజున రెండు పేపర్లు ఫిజిక్స్, బయాలజీ పేపర్లు వెంటవెంటనే రాయాల్సి ఉంటుంది. ప్రశ్నపత్రాలు,జవాబుపత్రాలు విడివిడిగా అందిస్తారు. మిగిలిన రోజుల్లో రోజుకు ఒకటి చొప్పున పరీక్షలు జరుగుతాయి.

**ముందే చేరుకోవాలి..** విద్యార్థుల నిర్దేశించిన సమయానికి ముందే ఉదయం 8.30కి పరీక్షా కేంనరదానికి చేరుకోవాలి. ఈసారి ఐదు నిమిషాలు ఆలస్యం అయినా అనుమతించనున్నారు..ఆతర్వాత వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోరు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి మౌళిక సదుపాయాలను సమకూర్చారు. అస్వస్థకుగురైన విద్యార్థులకు ప్రథమ చిక్సిత అందించేందుకు ఒక స్టాఫ్‌నర్సు సహా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు సిద్ధం చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. అంతేకాకుండా కేంద్రాలకు సమీపంలోని జీరాక్స్ సెంటర్లను మూసివేయనున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు ఆర్టీసీ ఉచిఈత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించింది. బస్ఎక్కాక హాల్‌టికెట్ చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చునని సూచించింది.



**విద్యార్థులు ఆందోళన చెందొద్దు..** విద్యార్థులు తొలిసారిగా బోర్డు పరీక్షలు రాయబోతున్నారు. ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలి. పెన్ను, హాల్ టికెట్లు వెంట తెచ్చుకోవాలి. కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో విధిగా మాస్కులు ధరించాలి. ఎవరి వాటర్ వారే తెచ్చుకుంటే మంచిది. పరీక్షల సమయంలో తల్లిండ్రులు తమ పిల్లలను ఇది చదువు, అది చదువు అని ఒత్తిడి చేయొద్దు. కంటి నిండా నిద్రపోయేలా చూడాలి. వేళకు తేలికగా జీర్ణమయ్యే ఆహారం వడ్డించాలి. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. హడావిడిగా పరీక్షా కేంద్రాలకు చేరుకునే కంటే ఇంటి నుంచి అరగంట ముందే బయల్దేరి వెళ్తే సమయానికి చేరుకోవచ్చు.





## కిక్కిరిసిపోయిన ఉప్పల్ స్టేడియం

**చీర్ గల్స్‌ల సందడి**

ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా స్టేడియంలో క్రికెట్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. స్టేడియం మొత్తం నిండిపోయింది. టికెట్లు దొరక కొందరు అభిమానులు నిరాశకు గురయ్యారు.

# ఎప్పుడు కూలేనో..?

**అరచేతిలో ప్రాణాలు**



ప్రమాదస్థితికి చేరుకున్న హారిజన అభ్యుధయ బస్తీలోని క్వార్టర్స్

గోషామహల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: కూలడానికి సిద్దంగా బల్దియా క్వార్టర్స్‌లోనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్న క్వార్టర్స వాసులు అవి బూత్ బంగ్లాలా లేక బల్దియా క్వార్టర్స్ అని ప్రతి ఒక్కరని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. నిజానికి అవి బల్దియాక్వార్టర్సే పూర్తిగా పెచ్చులూడి, విరిగి పోయిన గోడలతో ఏక్షణానైనా కూలిపోయే ప్రమాదముంది. ఇది ఎక్కడా కాదు పాతనగరంలోని చార్మినార్ నియోజక వర్గంలోని పురానాపూల్ డివిజన్ పరిధిలోని స్వామివివేక నందనగర్ హరిజన అభ్యుదయ సంఘం బస్తీలోని బల్దియా క్వార్టర్స్‌ల దుస్థితి. బల్దియా క్వార్టర్స్ వాసులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్వార్టర్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా పాలకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కనీస సౌకర్యాలు లేక అందులో జీవించే వారు సతమతమవుతున్నారు.శిథిలా వ్యవస్థకు చేరుకున్న క్వార్టర్స్‌లను కూల్చి వాటి స్థానంలో నూతన క్వార్టర్స్‌ను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. 1965 సంవత్సరంలో నిర్మించిన క్వార్టర్స్‌ను ప్రహారీగోడలు, రైలింగ్ కూలిపోతున్నాయి. దీంతో క్వార్టర్స్ వాసులు ముఖ్యంగా చిన్నపిల్లలు తరుచగా రోగాలకు గురవుతున్నామని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్వార్టర్స్ చీకటి పడిందంటే ఒక బూత్‌బంగ్లాలను తలపిస్తుంది. ఇలాగే చూస్తూ ఊరుకుంటే పరిస్థితి విషమించే ప్రమాదముందని స్థానిక ప్రజలు,మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.మూడు సంవత్సరాల క్రితం దక్షిణమండలం జోనల్ కమీషనర్,డిఎంసి,మెడికల్ అధికారులు,హౌజింగ్ బోర్డు,అధికారులు పురానపూల్ స్వామివివేకనందనగర్,హరిజన బస్తీ మురికివాడలను పరిశీలించారు. అటు తరువాత అధికారుల ఇటు వైపు మళ్లి చూడడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం తగ్గిన చర్యలు తీసుకుని ఈ మురికివాడల లో కొత్త ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు. 1985 సంవత్సరంలో దివంగత నేత,ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ హాయంలో నిర్మించిన క్వార్టర్స్ కూడా ప్రమాదస్థితిలో మారినట్లు స్థానిక ప్రజలు వాపోతున్నారు. పెరుగుతున్న జనాభా అనుగుణంగా కొత్తగా డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని ఇటీవల బస్తీ సంఘం అధ్యక్ష,కార్యదర్శిగా ఎన్నికైన ఎంపి.సదా నంద్,పెంజర్లశ్యామ్‌కుమార్‌లు ప్రభుత్వానికి విన్నవించారు. కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ కూడా వినతిపత్రం సమర్పించారు. శనివారం క్వార్టర్స్‌లోని మెట్ల రెలింగ్ కూప్పకూలిపోయిందని స్థానిక ప్రజలు వాపోయారు.

**చార్మినార్, బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట జోన్లలో**

## పదోతరగతి పరీక్షలకు హాజరుకానున్న 20 వేల మంది విద్యార్థులు

చార్మినార్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఏప్రిల్ నెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరగనున్న పదివ తరగతి పరీక్షలకు పాతబస్తీలోని చార్మినార్, బహదూర్‌పుర,బండ్లగూడ జోన్ల పరిధులలో దాదాపు ఇరవై వేల మంది విద్యార్దులు హాజరుకానున్నారు. ఇంతకు ముందు పదోతరగతి పరీక్షలలో 11 పరీక్షా పేపర్లు ఉండేవి.ఈ ఏడాది మాత్రం ఆరు పరీక్షా పేపర్లు ఉన్నాయి.బహదూర్‌పుర జోన్ పరిధిలో 9331 మంది రెగ్యులర్, 610 మంది ప్రైవేట్ విద్యార్దులు, బండ్లగూడ జోన్ పరిధిలో 7010 మంది విద్యా ర్దులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారు. చార్మినార్ జోన్ పరిధి లోని 16 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్దులతో పాటు ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 3102 మంది విద్యార్దులు పదివ తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని జోన్ ఉప విద్యాశాఖాధికారి ఐ.నెహ్రూ బాబు వెల్లడించారు.

వేలాది మంది విద్యార్దులు పదివ తర గతి పరీక్షలు రాస్తుండటంతో విద్యాశాఖాధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ప్రతీ రోజు ఉదయం 9.30 గంటలకు పరీ క్షలు ప్రారంభం అవుతాయి. విద్యార్దులు గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికా రులు కోరారు. చార్మినార్, బహదూర్‌పుర, బండ్ల గూడ జోన్ల పరిధులలో 100 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్దులకు ఇబ్బందులు కలగకుండ ఉండేలా మంచి నీరు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ తనిఖీలు చేయనున్నది.

## రంజాన్ మాసంలో పాతబస్తీలో కోట్లాది రూపాయల వ్యాపారాలు





చార్మినార్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : రంజాన్ మాసం సందర్భంగా హైదరాబాద్ పాతనగరంలోని దుకాణాలు, షాపులు, హోటళ్లను అందంగా తీర్చిదిద్దారు. కరోనా వైరస్ వల్ల వ్యాపారాలు అంతగా జరగ లేదు.ఈ సంవత్సరం పాతబస్తీకి చెందిన వ్యాపారులు పెద్ద ఎత్తున రంజాన్ పండుగకు సంబంధించిన దుస్తులు,రెడీమెడ్ వస్త్రాలు,ఖర్జూరంతో పాటు ఇతరవస్త్రాలను దిగుమతులు చేశారు.ముస్లింలకు రంజాన్ చాలా పెద్ద పండుగ. చార్మినార్, బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర, మలక్‌పేట్ నియోజకవర్గాలలో లక్షలాది మంది ముస్లింలు ఉన్నారు. రంజాన్ నెల ప్రారం భమై పద కొండు రోజులు కావటంతో చార్మినార్, మదీనా, పటేల్ మార్కెట్, గుల్జారాహౌస్, లాడ్‌బజార్, కిల్వత్, శాలిబండ, మొగల్‌పుర, మీర్‌చౌక్ ,కిషన్‌బాగ్,బహదూర్‌పుర, కాలాఫత్తర్,చాంద్రాయణగుట్ట, బార్కస్ ప్రాంతాలలోని మార్కెట్లలో వస్త్రాలు, గాజులు, రెడిమేడ్ దుస్తులు, స్టీల్ వస్తువులు,పండ్లుతో పాటు ఇతర ఆహార వస్తువులను పెద్ద ఎత్తున వ్యాపారాలు అమ్ముతున్నారు. మసీదులలో పరిచే తివాచీలు, నమాజ్ టోపీలను మహ్మద్ క్యాప్‌మార్ట్‌తో పాటు పాతనగరంలోని షాపులలో విక్రయిస్తున్నారు. రంజాన్ మాసంలో హాలీం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. చార్మినార్ పరిసర ప్రాంతాలలోని నైట్ బజార్‌లో సైతం కొనుగోలుదారులతో రద్దీగా ఉంటున్నది. రంజాన్‌మాసంలో కోట్లాది రూపాయల వ్యాపారాలు జరగనున్నాయని పాతబస్తీకి చెందిన పలువురు వ్యాపారులు తెలిపారు.

## సరస్వతీ విద్యా పీఠం స్వర్ణోత్సవాలలో గిరీష్ సంఘీకి ఘనంగా సన్మానం

చార్మినార్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ గౌలిపురలోని మిత్రక్లబ్‌లో శనివారం రాత్రి గౌలిపుర శ్రీ సరస్వతీ శిశు విద్యా మందిర్ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ విద్యా పీఠం స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.తెలుగు జాతీయ దినపత్రిక వార్త సిఎండి, ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు,డాక్టర్.గిరీష్ సంఘీ, దక్షిణ మండలి డిసిపి సాయి చైతన్యలను పాఠశాల కమిటి తరుపున శాలువ కప్పి మెమోంటోను ప్రధానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెడిలర్స్ సైకిల్ కంపెనీ డైరెక్టర్ ప్రదీప్ శాహ్, తెలంగాణ పూర్వ విద్యార్ధి సంఘం ప్రెసిడెంట్ హరిస్మరన్ రెడ్డి, అమృత చిట్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధి విశాల్ జైన్, గౌలిపుర డివిజన్ కార్పొరేటర్ అలె. భాగ్యలక్ష్మి, పాఠశాల అధ్యక్షులు విజయ్ విఠల్ దాస్,పాఠశాల కార్యదర్శి సి.రూప్‌రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్దులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు జాతీయ దినపత్రిక వార్త సిఎండి, ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు, డాక్టర్. గిరీష్ సంఘీ, దక్షిణ మండలి డిసిపి సాయి చైతన్య తదితరులు

## గొప్ప కళాకారులకు జన్మభూమి తెలుగు నేల: ఎంపి లక్ష్మణ్



కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: గొప్పగొప్ప కళాకారుల జన్మభూమి తెలుగు నేల అని, ఆనాటి నుంచి నేటివరకు మన జాతి ప్రతిష్టను ఇనుమడింపజేస్తున్నారని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఆరభి సంస్థ రతజోత్సవ వేడుక ఆ సంస్థ అధినేత, ప్రముఖ వయోలిన్ విద్వాంసులు గుర్జాలే ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమి చైర్మన్ దీపికారెడ్డితో కలిసి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. అశోక్ గుర్జాలే ఈ ప్రాంత వాసిగా కళాకారులను తయారు చేస్తున్నారని, అంతేకాకుండా వందల మందిని వాయెలీనం వాదనలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దారని అభినందించారు. జీ-20 సమావేశాలలో కూడా భారతీయ కళలను, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటుతున్నారని, దీనికి ప్రధానమంత్రి మోదీ ప్రధాన కారణమని, తిరిగి మోదీ లాంటి నాయకత్వం రావడం మనకు అదృష్టమన్నారు. ప్రపంచ దేశాలన్నీ మోదీ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాట్యగురువు ఆచార్య జొన్నలగడ్డ అనూరాధ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రానికి చేసిందేమీ లేదు

**రాముడు పేరుతో బిజెపి నేతలు రాజకీయాలు చేస్తున్నారు: తలసాని శ్రీనివాస్‌యాదవ్ వ్యాఖ్యలు**

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సికింద్రాబాద్ ఎంపి, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఒక్క నయాపైసా తీసుకురాలేదని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ విమర్శించారు. బిజెపి నేతలంతా కేవలం రాముడు పేరు చెప్పికుని రాజకీయ లబ్దిపొందాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీచేస్తామని చెప్పి ఒక్కటి కూడా భర్తీ చేయలేదని, అదే తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో 1.30లక్షల ఉద్యోగాలను భర్తి చేశామని అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభ ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్ కమ్యూనిటీ హాల్‌లో ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బల్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగాహాజరైన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపారని, ప్రజల మధ్య విభేధాలను సృష్టించి రాజకీయ లబ్దిపొందాలని చూస్తున్నారని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్‌మహిళలను ఇంటికి పెద్ద మాదిరిగా షాదీముబారక్, కల్యాణలక్ష్మి వంటి పథకాలతో ఆదుకుంటున్నారు. దేశంలో ఎక్కడాలేని పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని, పేదవారి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న 'పేదవారి దేవుడు' సిఎం కెసిఆర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తలసాని సాయికిరణ్‌యాదవ్, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, నేతలు రెబ్బరామారావు, కడప సురేందర్, కొండపల్లి మాధవ్, శ్యామ్‌సుందర్ చిట్టి, నేతా శ్రీనివాస్, మనోహర్‌సింగ్, వెల్లంకి ఇంద్రసేనారెడ్డి, జహంగీర్, మల్లికార్జునరెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, ఆర్.మోజెస్, ముదిగొండ మురళీ తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్ డివిజన్‌లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే ముఠాగోపాల్

## నెక్లెస్‌రోడ్‌లో ఉత్సాహంగా సాగిన "అహింసా రన్"

**ప్రారంభించిన జయేష్ రంజన్, లాఅండ్ అర్డర్ డిజిపి సంజయ్‌జైన్**



హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త: ప్రపంచశాంతి కోసం నిర్వహించిన అహింసారన్ ఉత్సాహంగా సాగింది. ఆదివారం ఉదయం నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్‌లో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జిఐటిఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈరన్‌కు ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, లాఅండ్ ఆర్డర్ డీజీపి సంజయ్‌జైన్‌లు ముఖ్య అతిధులుగా హాజరై జెండా ఊపి రణ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా మూడు కేటగిరీల్లో 3కె, 5కె, 10కె రన్‌లు నిర్వహించగా 3వేల మందికి పైగా రన్నర్లు పాల్గొన్నారు. 15నుంచి 35ఏళ్ల వయస్సుగల పురుషుల విభాగంలో రమావత్ చంద్ర, బొడ్డుపల్లి రమేష్, వంగాల ధనుష్ విజేతలుగా నిలవగా 36నుంచి 55ఏళ్లు వయస్సువారిలో థామస్ అడమ్స్, అశీష్‌ధింగ్రా, రోహిత్ మెహతా, 56ఏళ్లు ఆపైబడిన వారిలో నరేష్ సత్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్,రోజ్‌బాబు విజేతలుగా నిలిచారు. అలాగే మహిళల విభాగంలో 35ఏళ్లలోపు విన్నర్లలో బద్దె నవ్య పాయల్ జైన్, అన్యసుఖవాసి, 55ఏళ్లలోపు వారిలో సువర్ణదాస్, చైత్ర నటరాజ్, కమలకు నాల, 55అంతకంటే ఎక్కువ వయస్సుగల విభాగంలో కృష్ణకుమారి శ్రీధర్ ఏకైక విజేతగా నిలిచారు. ఈసందర్భంగా జెఐటిఓ చైర్మన్ సుశీ ల్ సంచేతి మాట్లాడుతూ నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉగ్రవాదం, సంఘర్షణల ను పరిష్కరించడానికి శాంతి అహింసనే సాధనాలుగా అభివర్ణించారు.



5కెరన్‌లో పాల్గొన్న రన్నర్లు, రన్‌ను ప్రారంభిస్తున్న జయేష్‌రంజన్, సంజయ్‌జైన్, సుశీల్

## నేడు కమిషనర్ కార్యాలయం ఎదుట ఎఎన్ఎంల ధర్నా

సైఫాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: యురోపియన్ కమిషన్ కాంట్రాక్ట్ పేరుతో కోనసాగుతున్న ఎఎన్ఎంల సర్వీస్‌లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మెడికల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని తెలంగాణ మెడికల్ అండ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఈ యురోపియన్ కమిషన్ పేరుతో ఎఎన్ఎంలు కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్నారని, వీరిని పర్మినెంట్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని కాని ఏలాంటి ప్రయత్నం చేయకుండా కాంట్రాక్ట్ పద్దతిలోనే కొనసాగిస్తున్నదని ఆరోపించారు. ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పలు మార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు.



సమావేశంలో ఐక్యత చాటుతున్న జెఎసి నాయకులు

## గ్రామ పంచాయితీ కార్మికుల డిమాండ్లను అమలు చేయాలి

**గ్రామ పంచాయితీ కార్మిక సంఘాల జెఎసి డిమాండ్**

సైఫాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: రాష్ట్రంలోని గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని గ్రామ పంచాయితీ కార్మిక సంఘాల జెఎసి డిమాండ్ చేసింది. కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ డమాండ్ల సాధన కోసం ఈ నెల 10వ తేదీన పంచాయితీరాజ్ కమీషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించాలని, 30వ తేదీన రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించాలని జెఎసి నిర్ణయించింది. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో జెఎసి సమావేశమైంది. ఈ సమావేశంలో పంచాయితీ కార్మికుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించి డిమాండ్లను రూపొందించడం జరిగింది. బి.వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఎసి సలహాదారు ఎం.డి.యూసఫ్(ఎఐటియుసి), జెఎసి చైర్మన్ పాలడుగు భాస్కర్ (సిఐటియు), సెక్రటరీ జనరల్ యజ్ఞనారాయణ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 పంచాయితీలలో పనిచేస్తున్న వివిధ కేటగిరిల కార్మికులను పర్మినెంట్ చేయాలని, పిఆర్సి కమిషన్ చేసిన సిపారుసుల విధంగా వివిధ కేటగిరిలో పనిచేస్తున్న కార్మికులందరికి మున్సిపల్ కార్మికుల వలే జివొ నెంబరు 60 ప్రకారం కారోబార్ బిల్ కలెక్టర్‌లకు19500, కంప్యూటర్ ఆపరేటర్లకు 22,750 రూపాయలుగా వేతనం నిర్ణయించాలని, సిబ్బంది వేతనాల కోసం ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్‌ను కేటాయించాలని, ఆ గ్రాంట్‌నుంచే వేతనాలు చెల్లించాలని, 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా 2021 జనాభా ప్రాతిపదికన కార్మికులను పరిగణించాలని, ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికి వేతనాలు పెంచాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామ పంచాయితీలలో అదనంగా నియమించిన కార్మికులందరికి వేతనాలు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో జటంగి వెంకన్న (ఐఎఫ్‌టియు), దాసు (ఐఎఫ్‌టియు), ఆఆర్కె నాయుడు (టిజిపి-బిఆర్ఎస్), పి.మల్లయ్య (ఎఐటియుసి) తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైన్ పనుల పర్యవేక్షణ



పనులను పర్యవేక్షిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో పాత మంచినీటి పైపులైన్ స్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌డిపీ పైపు లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ శాంతి సాయిజన్ అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ యాదవ్, విఠల్ యాదవ్, కట్టబుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, సాయిజన్ శేకర్, కాలనీ వాసులు వెంకటేష్, కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

### సంఘం అధ్యక్షుడిగా కెవి విద్యాసాగర్

సికింద్రాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఎస్సీఎస్టీ సంక్షేమ సంఘం సీతాఫల్‌మండి సికింద్రాబాద్ నూతన కార్యావర్గ అధ్యక్షుడిగా కేవి విద్యాసాగర్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని నియమించారు. ఉపాధ్యక్షులుగా ఏఎస్. చలపతిగిరి, అంబాల రాజేశ్వర్‌రావు, తోబుల విష్ణు, గోవర్ధన్, ప్రధాన కార్యదర్శులుగా జీవి కృష్ణారావు, ఎన్‌జే. సీతారాం, సహాయ కార్యాదర్శులుగా జి. చంద్రశేఖర్, ఎఎస్ భాస్కర్‌గిరి, జి. ధనుష్ కుమార్, సి. సురేందర్, వెంకటరమణ, జి. దిలీప్, సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి. కిషోర్, ఎం. మనోజ్, ఏఆర్. యశ్వంత్, సందీప్, ఎం. సాయినాథ్, కోశాధికారిగా పీ. శివప్రసాద్, కార్యావర్గ సభ్యులుగా ఏ. వెంకటేశ్, లక్ష్మీ, లలిత, చంద్రకాంత్, హారికిరణ్‌లు ఎన్నికయ్యారు.

## దేవర కుటుంబాన్ని పరామర్శించిన గవర్నర్ దత్తాత్రేయ



మెహిదీపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : దివంగత నేత, బిజెపి రాష్ట్ర నాయకులు, గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ కుటుంబాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించారు. గుడిమల్కాపూర్ గాయత్రినగర్ లోని ఆయన నివాసానికి చేరుకొని భార్య దేవర దీప, కుమారుడు దేవర వంశీలను ఓదార్చారు. కరుణాకర్ మరణించిన సమయంలో అందుబాటులో లేకపోవడంతో రాలేకపోయానన్నారు. బిజెపి పార్టీలో క్రమశిక్షణ కార్యకర్తగా పార్టీ అభ్రివృద్ధి కోసం నిరంతరం పరితపించిన నాయకుడు దేవర కరుణాకర్ అన్నారు. ఎన్నో ఒడిదొడుకులను అధిగమించి కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాలలో పార్టీని బలోపేతం చేసిన నాయకుడు దేవర అని కొనియాడారు. ఆయన కుటుంబానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉందని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి పార్టీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## లేబర్ కార్డుతో ఎన్నో ప్రయోజనాలు



5వ వార్డులో భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసున్తున్న పెద్దాల నర్సింహ్మా తదితరులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికులు లేబర్ గుర్తింపు కార్డులు తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని బిఆర్‌ఎస్ నేత పెద్దాల నర్సింహ్మా యాదవ్ తెలిపారు. ఆదివారం 5వ వార్డు గాంధీ నగర్‌లో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ డిపార్ట్‌మెంట్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మేనేజర్ నిఖీల్ కుమార్, జ్యోతి, సరోజా తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ




హైకోర్టు రహదారిలో మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

చార్మినార్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : వేసవి కాలం సందర్భంగా ఆదివారం ఘాన్సీ బజార్‌లోని హైకోర్టు రహదారిలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్ యంలో ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు కిరణ్ తాహెల్, మోహన్ అగర్వాల్, సత్య ప్రకాష్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా ఇస్తారు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు, కార్పోరేటర్లు చేయాల్సిన పనులు, ఇయ్యాల్సిన సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు ఒక అధికార పార్టీ సీనియర్ నాయ కుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఎలా ఇస్తారని కూకట్‌పల్లి నియోజకవర్గం ఏబ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి ఆరోపించారు. ఎలాంటి హోదా లేనప్పటికీ గొట్టిముక్కల వెంకటేశ్వరరావు సొంత కార్యాలయం లో ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఆయనకున్న అధికారం ఎమిటి, అసలు అధికార పార్టీలో అందరూ ఇష రాజ్యంగా ప్రవర్తించడం ఏంటని దీనిపై నియోజకవర్గం ఎమ్మెల్యే, కార్పోరేటర్లు నోరు ఎందుకు మెదపరని యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## చిరుధాన్యాలతో వంటకాల ప్రయోజనాలపై అవగాహన




మిల్లెట్లతో తయారు చేసిన అల్పాహారాన్ని అందజేస్తున్న డా.రామేశ్వర్‌రావు

తార్నాక, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే చిరుధా న్యాలపై ప్రతి ఒక్కరికి అవగాహణ అవసరమని డా. జి. రామేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ పార్కులో డా. రామేశ్వర్‌రావు ఆధ్వ ర్యంలో సీనియర్ సిటీ జన్స్, యోగా చేసేవారికి, వాకర్స్ కోసం వివిధ రకాల చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను పంపిణీ చేసి ఒకప్పటి రుచులను చూపించి వాటిపై వచ్చే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. రామేశ్వర్‌రావు, తార్నాక వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు డా. మోహన్ రావు మాట్లాడుతూ ఆధునిక జీవన విధానాల కారణంగా నేడు పాతతరం వాడే మిల్లెట్స్ తీసుకోవడం వల్ల వచ్చే ప్రయోజనాల ఎన్నో ఉన్నాయన్నారు. వాటి గురించి తెలుసుకోవలసిన భాద్యత మనందరిపై ఉందన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం రోజువారి ఆహారంలో తప్పని సరిగా మిల్లెట్స్‌ను చేర్చి ఆరోగ్యప్రయోజనాలు పొందాలని సూచించారు. అనంతరం చిరుధాన్యాల ప్రయోజనాలపై డా. ఖాదర్ వలి రూపొందించిన పుస్తకాలను డా. రామేశ్వర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. వేణు గోపాల్ రెడ్డి, డా. ఏ.వి రావు, ఎ.జెలందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, డా. రామలింగేశ్వర్‌రావు, చిన్నయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించవద్దు

### రాంగోపాల్‌పేట ఎస్సై రాజు రాథోడ్

బేగంపేట ఏప్రిల్ 2, ప్రభాతవార్త : ఫుట్‌ఫాత్‌లు ఆక్రమించవద్దు. ట్రాఫిక్ కు అంతరాయం కల్గించవద్దంటూ రాంగోపాల్‌పేట లాఅండ్ ఆర్డర్, బేగంపేట ట్రాఫిక్ పోలీసులు ఫుట్‌ఫాత్ వ్యాపారులను హెచ్చరిస్తున్నారు. సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డు లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌ఫాత్‌ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని వెంటనే తొలగించాలంటూ రాంగోపాల్‌పేట ఎస్సై రాజు రాథోడ్ హెచ్చరించారు. రాంగోపాల్‌పేట ఇన్స్ పెక్టర్ లింగేశ్వర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులతో కల్సి మినిస్టర్ రోడ్డు కు ఇరువైపులా ఫుట్‌ఫాత్ లను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫుట్‌ఫాత్‌లు ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్న వ్యాపారులు వెంటనే షాపులను తొలగించాలంటూ ఆదేశించారు. ఫుట్‌ఫాత్‌లను ఇరువైపులా ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ రద్దీ సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఫుట్‌ఫాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫుట్‌ఫాత్‌లపై ఉన్న దుకాణాల వద్ద కొనుగోలు చేసేందుకు వచ్చిన వాహన దారులు తమ తమ వాహనాలను ప్రధాన రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారంటూ వాహన దారులు తమ దృష్టికి తీసుకు రావడంతో ట్రాఫిక్ పోలీసులతో కల్సి ఆదివారం మినిస్టర్ రోడ్డులో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలంటూ ఎస్సై సూచించార

### అంబేద్కర్ విగ్రహం పక్కనే బాబూ జగ్జీవనరామ్

## 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహం పక్కనే బాబూ జగ్జీవనరామ్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి(టిఎంపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం టిఎంపిఎస్ రాష్ట్ర కార్యాలయంలో సమితి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్ మాదిగ మాట్లాడుతూ బిఆర్. అంబేద్కర్ దేశంలోని అంటరానివారి బ్రతుకుల విముక్తి కోసం పోరాడి వారికి విద్య, ఉద్యోగ, రాజకీయ ఎదుగుదలకు రిజర్వేషన్‌లు ప్రవేశపెట్టి రాజ్యాంగంలో పొందుపరిస్తే, బాబూజగ్జీవన్‌రామ్ ఆ రిజర్వేషన్‌లను అమలు చేయడంలో కీలకపాత్ర వహించారని, కాబట్టి దేశంలో సామాజిక మార్పు కోసం అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్‌లు ఇద్దరు రెండు కళ్ళులా పనిచేశారని అన్నారు. వెంటనే సిఎం కెసిఆర్ స్పందించి బిఆర్. అంబేద్కర్ విగ్రహం పక్కనే 125 అడుగుల బాబు జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర రాంచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారపు రాములు, మీడియా అధ్యక్షుడు మాదిరి నర్సింగరావు, మహిళా కోఆర్డినేటర్ రోషిని విజయలక్ష్మి, మానెక్క, గ్రేటర్ అధ్యక్షుడు కొత్తపాక నర్సింగ్, ప్రధాన కార్యదర్శి అంజి, రాజు, అమర్, సుధాకర్, శ్రీను, మోహన్, సాంబయ్య, రాజేందర్, మైన రజనీకాంత్, దామోదర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సుస్వరాల సినీ గ్రాండ్ మ్యూజికల్ నైట్




కళాగానరత్న పురస్కార గ్రహీతలతో మహ్మద్‌రఫీ, గాంధీ, రాజు, ఉమాదేవి, జ్ఞానేశ్వర్, చంద్రశేఖర్ తదితర అతిథులు

నాంపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ కాకినాడ మ్యూజికల్ గ్రూప్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో నిర్వ హింపబడిన సినీ గ్రాండ్ మ్యూజికల్ నైట్ - హిందీ అలనాటి ఆణిముత్యాల్లాంటి పాటల సుమధుర సుస్వరాలతో గాయనీ గాయకులు కె.రామాచారి, ఎం.డి. ఉస్మాన్, పి.రామసుబ్బారావు, ఎండి ఓమర్, బి.శారదాసాయి, వీణారాజు, సిహెచ్.అలేఖ్యలు రెండున్నర గంటలపాటు వీనులవిందుగా ఆలపించి విచ్చేసిన అశేష సంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను సినీ సంగీత లోకంలో విహరింపజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ అతిథులు సీనియర్ సంపాదకుడు డా. మహ్మద్‌రఫీ, జి.ఉమాదేవి, డి.వి.రాజు, ధర్మేందర్‌చౌహాన్, పిఎంకె. గాంధీ, జి.చంద్రశేఖర్, జిఎస్‌జె.కుమార్, పివిఎస్‌ఎన్.రాజు, కె.జ్ఞానేశ్వర్ తదితరులు ప్రఖ్యాత గాయకులు కె.రామాచారిని ఘనంగా సత్కరించి విశ్వకళా సేవారత్న, గాయకులు మహ్మద్ ఉస్మాన్, బి.శారదసాయి, వీణారాజులను ఘనంగా సత్కరించి కళాగానరత్న అవార్డులను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు.

## శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ



నూతన కమిటీ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం 122 వివేకానందనగర్ డివిజన్ శాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. అసోసియేషన్ కమిటీ హాల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా కె.మురళి మోహన్, ప్రధాక కార్యదిర్శగా మోహన్ బైరాగి, కోశాధికారిగా మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, ఖాజా, జాయింట్ సెక్రటరీగా బొమ్మ నవీన్, నరసింహాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహేష్‌లు ఎన్నికయ్యారు. శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు అనంతరెడ్డి, సూరారం శ్రీనివాస్, సత్తయ్య, లక్ష్మీనారాయణ, మురళిగౌడ్, అంజయ్య, ఎస్‌ఎల్‌ఎన్ రెడ్డి, మురళి, ప్రవీణ, వినాయకరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 2023 నుండి 2025వరకు ఈ కమిటీ తన బాధ్యతలను నిర్వహిస్తుందని, తమకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా నిర్వహించడానికి తన శాయశక్తుల కృషి చేస్తామని నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మురళి మోహన్ తెలిపారు.

### రెండు రోజుల పాటు దక్షిణ మండలి పరిశోధన విస్తరణ సలహా మండలి సమావేశం

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : దక్షిణ మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం ఈ నెల 3, 4, తేదీలలో నిర్వహిస్తున్నామని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ మల్లారెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జరగనున్న సమావేశంలో 300 మంది శాస్త్ర వేత్తలు, రైతులు, ఏరువాక, కె.వి.కె. కేంద్రాల శాస్త్ర వేత్తలు, భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థల శాస్త్ర వేత్తలు, స్వచ్ఛంద సంస్థల కృషి విజ్ఞాన కేంద్రాల అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో పాటు పలువురు పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరంలో అమలు జరిపిన కార్యక్రమాలపై విస్తృతమైన పరిశీలన జరుపుతారని, అదే విధంగా 2023-24 సంవత్సరపు పరిశోధన, విస్తరణ కార్యక్రమాల ప్రణాళికలను రూపొందిస్తారని ఆయన తెలియజేశారు. రైతుల అవసరాల మేరకు పరిశోధన, విస్తరణ కార్యక్రమాల రూపకల్పన చేయనున్నామని డాక్టర్ మల్లారెడ్డి తెలిపారు.

### సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ

## రాష్ట్రం దేశంలోనే ఆదర్శం : మంత్రి తలసాని



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : నిరంతర పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడే ఏకైక పార్టీ బీఆర్ ఎస్ ఒక్కటేనని రాష్ట్ర పశు సంర్థక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం బన్సీలాల్‌పేట్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బన్సీలాల్‌పేట్ కమాన్ నుండి డప్పు చప్పుళ్ళు, బాణాసంచ కాలుస్తూ ఫంక్షన్‌హాల్ వరకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఫంక్షన్‌హాల్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. డివిజన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలను తెలిపేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను మంత్రి తిలకించారు. సమావేశంలో ముందుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఓ బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, కార్పొరేటర్‌లు హేమలత, కొలన్‌లక్ష్మీ, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణగౌడ్, పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ అథ్లెటిక్స్‌అధ్యక్షులుగా మర్రి లక్ష్మారెడ్డి




జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లైఫ్ అధ్యక్షుడు మర్రి లక్ష్మారెడ్డిని అభినందిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ లైఫ్ అధ్యక్షుడు మర్రి లక్ష్మారెడ్డిని నియమించినట్లు ఛీఫ్ పా ్యట్రన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వార్షిక జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 80 సంవత్సరాలకు పై బడి ఉన్న మర్రి లక్ష్మారెడ్డిని జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ లైఫ్ అధ్యక్షులుగా నియమించినట్లు జంప నప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్య క్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రభుకుమార్ గౌడ్, కోశాధికారి డి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'బ్రహ్మ గర్జన' చేసుకోవాల్సిందే.. లేకపోతే భవిష్యత్తు లేదు : రమణాచారి



సమావేశంలో మాట్లాడుతున్న డా.కె.వి.రమణాచారి, చిత్రంలో శ్రీధర్‌బాబు, వేణుగోపాలచారి, రామచంద్రరావు తదితరులు

సైఫాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: లోక కళ్యాణ కోసం అహర్నిషలు కృషి చేస్తున్న బ్రాహ్మణులు సమైక్యంగా, సంఘటితశక్తిగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి పిలుపునిచ్చారు. తమకు సంబంధించిన అన్ని విషయాలను తెలియజేసేందుకు 'బ్రహ్మ గర్జన' చేసుకోవాల్సిందేనని లేకపోతే భవిష్యత్తు లేదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం హిమాయత్‌నగర్‌లో జరిగిన బ్రహ్మణ గర్జన సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. బ్రహ్మ గర్జనను విజయవంతం చేసుకోవడానికి అన్ని జిల్లాల్లో కమిటిలను ఏర్పాటు చేసుకోవాలని, అందరి సహకారం తీసుకోవాలని సూచించారు. తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు బ్రహ్మణుల సంక్షేమం కోసం ఇక్కడ పరిషత్‌ను, ఎపిలో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందిని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ లోక కళ్యాణం, దేశ, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం బ్రహ్మ గర్జన చేపడుతున్నామని, అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. ఈ బ్రహ్మ గర్జన దేశానికి, రాష్ట్రానికి ఒక సందేశం ఇచ్చేలా ఉండాలన్నారు. దేశంలోని అన్ని రంగాలలో ఉన్న బ్రహ్మణులను ఈ గర్జనకు ఆహ్వానించాలని, ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు బ్రాహ్మణులను గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నీటి పారుదల కార్పొరేషన్ ఛైర్మన్ సముద్రాల వేణుగోపాలాచారి ప్రసంగిస్తూ ఆర్థికంగా బలపడటానికి, తద్వారా రాజకీయంగా ఎదగడానికే ఈ బ్రహ్మ గర్జన అని చెప్పారు. ఆర్థికంగా ఎదిగినప్పుడే శాసించే శక్తి వస్తుందన్నారు. అన్ని వర్గాల వారు పన్నులు చెల్లిస్తున్నారని, అన్ని వర్గాల వారు రాజకీయంగా ఎదుగుతున్నారని, కాని బ్రాహ్మణులకు రాజకీయంగా గుర్తింపు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ కాశ్మీర్‌లో వందలాది మంది బ్రాహ్మణ పండితులను ఊచకోత కోసినప్పుడు, దాడులు చేసినపు ్డు ఎవరూ పట్టించుకోలేదని ఆదే ఇతర వర్గాలకు అన్యాయం జరిగితే చరిత్రలోకి ఎక్కుతుందన్నారు. బ్రహ్మణులపై వివక్ష కొనసాగుతున్నదన్నారు. బ్రాహ్మణులు ఐక్యంగా లేకపోవడం వల్లనే ఈ అకృత్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మణులంతా ఐక్యంగా ఉండాలని, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాఖ్య కన్వీనర్ తులసి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో ఎమ్మెల్సీ వాణిదేవి, వివిధ బ్రాహ్మణ సంఘాల నంఘాల నాయకులు చకిలం సుధాకర్, హనుమంతరావు, జగన్‌మోహన్‌శర్మ, కల్పవల్లి, జయంతి, వాణి, జిపిసి ఉద్యోగుల సంఘం నాయకుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించిన మంత్రి

సికింద్రాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర పశుసంర్థక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్ సీసీనగర్‌లో సాయిబాబా దేశాల యం పునర్నిర్మాణ పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు శాంతికుమార్, కమల్ కుమార్, రాహుల్ కుమార్, పరశురాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పండగలను సంతోషంగా జరుపుకోవాలి

### హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్



సిబ్బందితో చెట్టు కొమ్మలను అడ్డుతొలగిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: ఏప్రిల్ మాసంలో పండుగలు ఎక్కువగా ఉన్నందున డివిజన్‌లోని ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సంతోషంగా పండవలను జరుపుకోవాలని అన్ని చర్యలు తీసుకుంటున్నామని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు వివిధ శాఖల అధికారులతో డివిజన్‌లోని వివిధ బస్తీలను పర్యటించారు. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్టు కొమ్మలు రహదారులకు అడ్డంగా ఉండటంతో వాటిని కట్ చేయించడం, రంజాన్ సందర్భంగా మజీద్ వద్ద కాంతులు విరజిమ్మేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు, ఇతర ప్రాంతాలలో వీధిలైట్లు, మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తున్నామని ఆమె తెలిపారు.

## సుభాష్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, ఏప్రిల్2 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సహకారంతో బీఆర్‌ఎస్ నాయకులు ఆడపా శేషు ఆధ్వర్యంలో సృజనా ఆసుపత్రి సహకారంతో సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్ వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని డివిజన్ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ చూపుతూ ఉచితంగా టెస్టులు, శస్త్ర చికిత్సలు చేయిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్‌కాంత్‌రెడ్డి, శ్రీలీల మాధురి, చెన్నకేశవ, బీఆర్‌ఎస్ నాయకులు పోలే శ్రీకాంత్, శివాజీ, శేఖర్, పద్మ జారెడ్డి, లత, విజయ్, శివగౌడ్, రాంబాబు, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య మహాసభ హైదరాబాద్ జిల్లా

## అధ్యక్షులుగా సరబు లక్ష్మణ్‌గుప్త ఏకగ్రీవ ఎన్నిక



లక్ష్మణ్‌గుప్తకు నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా సరబు లక్ష్మణ్‌గుప్త ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. ఆదివారం కాచిగూడ వైశ్యహాస్టల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నియామకపు పత్రాన్ని ఎన్నికల అధికారి అర్థం లక్ష్మయ్య గుప్త అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా కటకం శివకుమార్, కోశాధికారిగా లింగప్రకాశ్, అదనపు ప్రధాన కార్యదర్శిగా కోకొల్ల సత్యం గుప్త, ఉపాధ్యక్షులుగా ఆడ్మిన్ రేపాక వెంకటేశ్వర్లు, పిఆర్‌ఓగా వేవత శ్రీనివాస్‌గుప్తా, సహాయ కోశాధికారిగా చింతలఘట్ శ్రీరామ్, వాసవి సేవాదల్ అధ్యక్షులుగా కూన వెంకట గోపాలకృష్ణ, మహిళా విభాగ్ అధ్యక్షురాలిగా కొమిరిశెట్టి స్వర్ణలతలను అధ్యక్షులు సరబు లక్ష్మణ్‌గుప్త ప్రకటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, వేలూరి రవీంద్ర నాథ్‌గుప్త, మ్యాడం దయాకర్ గుప్త, రెడ్డిశెట్టి చంద్రశేఖర్‌రావు, అల్లాడి నాగభూషణం, కాశెట్ట పాండు గుప్త, కొండ్లె మల్లికార్జున గుప్త, కూర జయరాములు గుప్త తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ జిల్లాలోని 36బస్తీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబ్కేర్ విగ్రహానికి నివాళ్లు



అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి 32వ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా టిఎన్‌జిఓ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత 31 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు, భాద్యతలు నేటి యువత, యువకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏ ప్రిల్ 14వ తేది వరకు అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం పూలమాలలు వేయనున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు అనిల్‌కుమార్, కొండ రవీందర్, ఎస్.వెంకటేష్, అనిల్‌శివ, మహేష్‌గౌడ్, నరేష్ గౌడ్, పి.శ్రీనివాస్, ఆర్.కె.సత్యనారాయణ, యాదయ్య, శ్రీహరి, అక్రమ్, గౌస్, ఖలీం, నర్సింగ్, అన్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## చార్మినార్ నుంచి నాంపల్లి కోర్టు వరకు సైకిల్ ర్యాలీ



చార్మినార్ వద్ద జరిగిన సైకిల్ ర్యాలీలో పలువురు ప్రముఖుల

చార్మినార్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అందరికి ఆరోగ్యం అనే సూత్రంతో మెట్రో పాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ చైర్మన్ పాపిరెడ్డి అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సహకారంతో చార్మినార్ నుంచి నాంపల్లి కోర్టు వరకు సైకిల్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ సైకిల్ తొక్కడటం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటామని, న్యాయవాదులు పని ఒత్తిడిని సైక్లింగ్ ద్వారా అధిగమించగలరని తెలిపారు. చార్మినార్ నుంచి నాంపల్లి కోర్టు వరకు కొనసాగిన ఈ సైకిల్ ర్యాలీలో క్రిమినల్ కోర్టుల జ్యుడిషియల్ అధికారులు, జిల్లా మరియు సెషన్స్ జడ్జీలు జయ కుమార్, హేమంత్ కుమార్, చీఫ్ మెట్రో పాలిటన్ మెజి స్ట్రేట్ దుర్గా ప్రసాద్, మెట్రో పాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్, దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య, ఇతర న్యాయవాదులు, న్యాయవాది కొండూరు వినోద్ కుమార్ సంఘ సేవకులు తిరుపతి శ్రీనివాస్, శైలజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వెంకట్, చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గురునాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా చండీదశ మహావిద్యామహాయాగ మహోత్సవాలు


పుష్పగిరి మహాసంస్థానంలో సహస్ర చండీ దశ మహావిద్యా మహాయాగ మహోత్సవం సందర్భంగా పీఠాధీశ్వరులు విద్యా శంకర భారతి స్వామి వారికి పుష్పాభిషేకం నిర్వహించిన దృశ్యం

బేగంపేట ఏప్రిల్ 2, ప్రభాతవార్త : బేగంపేట శ్రీపుష్పగిరి మహాసంస్థానం లో 11రోజుల పాటు జరిగిన సహస్ర చండీదశ మహావిద్యామహాయాగ మహోత్స వాలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా చివరిరోజు పుష్పగిరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీ స్వామి వారికి వివిధ రకాలైన పుష్పములతో పుష్పాభిషేక ం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కన్ను లారా వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శిం చుకున్నారు. 80మంది రుత్వికులతో మొద లైన ఈ మహోత్స వాలు ముగిసాయి. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాల వితరణ చేసారు. ఈ సందర్భంగా విద్యాశంకర భారతీ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి ఇతరుల పట్ల ప్రేమతో మెలగాలన్నారు. సమాజంలో శాంతి స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సహస్ర చండీ దశ మహా విద్య మహాయాగ మహోత్స వములో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మేలు జరగాలన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలిగిన నాడు సమాజంలో చెడును దూరం చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో పూజలు


,ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ చీరె,తమిళనాడు రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సంగీతా మతివనన్ తదితరులు

బేగంపేట ఏప్రిల్ 2, ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ఎంతో మంది భక్తులు ఉన్నారు. ఆదివారం శ్రీఉజ్జ యినీ మహాకాళీ అమ్మ వారిని తమిళనాడు రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సంగీతా మతివనన్,కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌తో కలిసి దర్శనం చేసుకు న్నారు. వీరితో పాటు పలువురు మహిళా నేతలు కూడా అమ్మ వారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణా రాష్ట్రంలో బాజపా చేపట్టిన ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని మహంకాళీ జిల్లాలో విజయ వంతం చేసేందుకు పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించిందన్నారు. ఈ మేరకు తాను హైద రాబాద్ వచ్చానని, ముందుగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో స్థానిక కార్పొరేటర్ చీరె సుచిత్రా తో కలిసి పూజలు నిర్వహించామన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నా రు. అలాగే భాజపా బలోపేతానికి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని విజయ వంతం గా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అశ్వని, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాటిగడ్డలో భారతీయ సర్వ సమాజ్ మహా సంఘ్ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

బేగంపేట ఏప్రిల్ 2, ప్రభాతవార్త : ప్రజల సమస్యల పరిష్కరించడంతో పాటు వారికి మేలు చేసే క్రమం లో అవసరమైతే ప్రాణాలు ఒడ్డి అయినా పోరాడుతాం అని భారతీయ సర్వ సమాజ్ మహా సంఘ్ (బీఎస్ ఎస్ఎమ్ ఆఫ్ ఇండియా) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్ది శెట్టి సామేలు అన్నారు. భారతీయ సర్వ సమా జ్ మహా సంఘ్ జాతీయ ఛైర్మన్ భారత ప్రభుత్వ సలహాదారు మిని స్ట్రీ ఆఫ్ ఎఫ్ఏఎఫ్ శ్రీరామ్‌కుమార్ వాలియా ఆదేశాల మేరకు రాష్ట్ర జనరల్ సెక్రటరీ మహ్మద్ ఫయాజ్ అధ్యక్షతన బేగంపేట పాటిగడ్డలో భారతీయ సర్వ సభ్య సమాజ్ మహా సంఘ్ రాష్ట్ర కార్యాలయాన్ని ఛైర్మన్ మద్ది శెట్టి సామేలు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు మాట్లా డుతూ తమ సంఘ్ తరుపున బడు గు బలహీన వర్గాల కోసం పాటు పడుతున్నామన్నారు. తెలంగాణా రాష్ట్రంలో 2019నుంచి అతిపెద్ద సభ్యత్వం కలిగి ఉన్నామన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని, 2005 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన బహుజనులకు పట్టా హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. హైదరాబాద్‌లో ప్రారంభించిన రాష్ట్ర పార్టీ కార్యాలయం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తమ వంతు సహాయం అందిస్తూ, వారి సమస్యల సాధన కోసం ముందుండి పోరా టం చేస్తామని మద్దిశెట్టి సామేలు తెలియజేసారు. మహ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ పేదల సమస్య ల పరిష్కారం కోసం ఎప్పుడైనా తమ కార్యాలయానికి ప్రజలు రావచ్చని, వారి సమస్యల పరిష్కారానికి తాము సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో భారతీయ సర్వ సమాజ్ మహా సంఘ్ ను బలోపేతం చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ వర్మ, వెంకన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఈసం రవి, డాక్టర్ ఎస్‌డి అహ్మద్, ఎండీ అస్లాం, రంజాన్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


వివేకా నంద నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న శ్రీగణేష్

కంటోన్మెంట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మోండా డివిజన్ వివేకా నంద నగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎస్.జి.ఎఫ్.పౌండర్, బిఆర్ ఎస్ నాయకులు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం మోండా డివిజన్‌లోని వివేకా నంద నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని స్థానికులు శ్రీగణేష్ దృష్టికి తెచ్చారు. బస్తీలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు వెంకటేష్, బిక్షపతి, బాబురావ్, సువర్ణ, శోభ, అవిష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పట్టాలు మంజూరు


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొంపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 58 జీఓ కింద అర్హులైన వారికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పట్టాలు మంజూరు చేయిం చారు. ఈ సందర్భంగా కొంపల్లి, దూలపల్లి, ఇతర ప్రాం తాల పరిధిలోని సుమారు 1558మందికి క్రమబద్ధీ రణ పట్టాలను అందజేసినందుకు కొంపల్లి మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మన్లు మిద్దెల బాలరెడ్డి, నరేందర్‌రాజు, కార్పొరేటర్ మంత్రి సత్యనారా యణ, కౌన్సిలర్లు, శంభీపూర్ కృష్ణ, అనం తస్వామి, రవీందర్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేష్‌రెడ్డి, మహ్మద్ రఫీ, సుబ్బారావు, మల్లేష్, సుధాకర్‌రెడ్డి, పోలె శ్రీకాంత్, శివయాదవ్, శ్రీకాంత్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి నేత నివాసానికి హర్యానా గవర్నర్

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కె.రాజు(విఎస్టీ రాజు) మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం గాంధీనగర్‌లోని రాజు నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని పలు కుశలప్రశ్నలు వేశారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

**మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర సమావేశం నిర్ణయాలు**

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఫోరం 'బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలపై-మాదిగ సంఘాలు, మాదిగ మేధావుల రౌండ్‌టటేబుల్ సమావేశం మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా సమావేశంలో పలుడిమాండ్లను ఆమోదించారు. మాదిగలు మహనీయులు(గురు రవిదాస్, సదాలక్ష్మి) జయంతులు, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని, ట్యాంక్‌బండ్‌పై సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, 150 అడుగుల బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, లీడ్‌క్యాప్ కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశం ఫోరం ముఖ్యసలహాదారు పల్లెల వీరస్వామి, జి.యాదయ్య, ప్రొఫెసర్ నతానియేలు, ప్రొఫెసర్ ఇటకాల పురుషోత్తమ్, సుదర్శన్‌బాబు, డాక్టర్ వంశీ తిలకన, పవన్‌కుమార్, గంధం నాగరాజు, ఎల్లేష్, చిలుక భాస్కర్, రాంబాబు, నర్సయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ దేశంలో ఏ నాయకుడు చేయలేని విధంగా దళితుల, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్‌రామ్ కృషి చేశారని, అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా, పార్లమెంటేరి యన్ గా పనిచేశారని, భారత రాజ్యాంగ రచనలో బిఆర్.అంబేద్కర్‌కు సంపూర్ణ సహకారం అందించిన వ్యక్తి అని అన్నారు. అంబేద్కర్ మరణించిన తర్వాత భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో రాజ్యాంగ హక్కులను కాపాడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కులతత్వ అంబేద్కర్‌వాదులు చేసే తప్పుడు ప్రచారాలకు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## శ్రమజీవుల రాజ్యం సాధించడమే పాపన్నకు నిజమైన నివాళి

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ**


ప్రసంగిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: నేడు అధికారం సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, దానిని కష్టించి పనిచేసే శ్రమజీవులు లాక్కొని శ్రామిక రాజ్యం స్థాపించడమే సర్దార్ సర్వాయిపాపన్నకు నిజమైన నివాళి అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సర్దార్‌సర్వాయి పాపన్న 313వ వర్ధంతి సభ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.వి.రమణ మాట్లాడుతూ సామాన్యమైన కల్లుగీత కుటుంబంలో పుట్టిన పాపన్న తన మిత్రులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి రాజ్యస్థాపన చేశారని, గోల్కొండ కోటను జయించి పరిపాలన సాగించి, మంచి పరిపాలన దక్షుడిగా చరిత్రలో నిలిచారన్నారు. కుల.మత భేదాలు లేకుండా అందరిని కలుపుకుని పోవడంతో పాటు గ్రామ దేవతలను ఆరాధించారని, అందుకే పాపన్న స్ఫూర్తితో నేటితరం పనిచేయడంతో పాటు శ్రామిక రాజ్యం కోసం పోరాడాల న్నారు. బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడంతో పాటు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మోదుగుపూలు ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతఊూ సాంస్కృతిక విప్లవం కోసం కృషి చేయాలన్నారు. గౌడకల్లుగీత సంఘాల సమన్వయకమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, నాయకులు సుధాకర్ శ్రామిక మహిళా నాయకులు మౌనిక, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వీఎన్ఆర్‌వీజేఐఈటీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు



వార్షికోత్సవ వేడుకలో విద్యార్థినిల నృత్య ప్రదర్శన

నిజాంపేట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీ రింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో వార్షికోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్స వానికి భారత ప్రభుత్వ రక్షణ శాఖా మంత్రి సాంకేతిక సలహాదారు డా.జి. సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు పరి శోధనల నవకల్పనపై దృష్టి సారించాలని, దేశ భవిష్యత్ ప్రణాళికలకు అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యా సంస్థలే పునాదులు వేస్తాయని అభిప్రాయపడ్డారు. స్వయం ప్రతిపత్తితో కూడిన సాంకేతికఅభివృద్ధి మన ధ్యేయం కావాలని విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు పిలుపునిచ్చారు. విజ్ఞాన జ్యోతి సంస్థ అంకుర సంస్థలకు సహకారం అందించేందుకు విజె హబ్ పేరిట ఇన్‌క్యుబేటర్‌ని స్థాపించి చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం విజ్ఞానజ్యోతి సంస్థల అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్‌బాబు మాట్లాడుతూ డా.సతీష్ తన సొంత ఊరు కోసం నిత్యం ఆలోచిస్తూ అక్కడి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లే విద్యార్థులు కూడా తమ తమ మూలాలను మరచిపోకూడదన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రదర్శింపడిన నాటక,నాట్య, నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకుడు డా.సి.డి.నాయుడు, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులు నడిపేందుకు నూతన రూట్‌లు పరిశీలించిన అధికారులు


బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నుంచి గచ్చిబౌలి, హైటెక్‌సిటీలకు ఆర్టీసి బస్సులు నడుపాలని రూట్‌లను పరిశీలిస్తున్న ఆర్టీసి అధికారుల దృశ్యం

నార్సింగి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్స్ ప్రాంతాలైన గచ్చిబౌలి, హైటెక్‌సిటీలకు నూతన రూట్‌లలో ఆర్టీసి బస్సులు నడిపేందుకు ఆదివారం రూట్‌లను పరిశీలించారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ, హైదర్షాకోట్, సన్‌సిటీ, బండ్లగూడ, కిస్మత్‌పూర్ ప్రాంతాలలో 3.వేల మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు రోజూ గచ్చిబౌలి, హైటెక్‌సిటీలకు ఉద్యోగాల నిమిత్తం వెళ్లి వస్తున్నారని, వీరి సౌకర్యార్థం ఆర్టీసి బస్సులు నడుపాలని ఇటీవల ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ప్రతినిధులు ఆర్టీసి అధికారులను కోరారు. క్యాబ్‌లు, ప్రైవేటు వాహనాలను ఉపయోగించుకుంటూ అధిక ఖర్చులు రవాణాకే వెచ్చిస్తున్నారని, వీరి సమయాలకు అనుకలంగా ఆర్టీసి బస్సులు నడిపితే ఆ బస్సులలోనే వెళ్లేందుకు ఇక్కడి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సిద్ధంగా ఉన్నారని వివరించారు. వీరి వినతిని మన్నించి ఆదివారం ఆర్టీసి రీజినల్ మేనేజర్ విజయ్‌భాను, రాజేంద్రనగర్ బస్‌డిపో మేనేజర్ శ్రీనాథ్, ఆపరేషన్స్ మేనేజర్ వెంకన్నలు తమ సిబ్బందితో కలిసి వచ్చి బైరాగిగూడ, గంధంగూడ, హైదర్షాకోట్, పర్మేష్ హోటల్ జంక్షన్, బండ్లగూడ, కాళీమందిర్ మార్గాల మీదుగా ఔటర్ రింగ్‌రోడ్డు సర్వీసు రోడ్డుపై గచ్చిబౌలి, మాదాపూర్‌లకు వెళ్లేందుకు గాను రూట్‌ను పరిశీలించారు. త్వరలోనే ఆర్టీసి ఉన్నతాధికారులకు ఈ ప్రతిపాదనలు పంపించి, వారి అనుమతి రాగానే నూతనంగా బస్సు సర్వీసులు ప్రారంభిస్తామని అధికారుల బృందం స్పష్టం చేసింది. దీంతో ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ప్రతినిధులు నదీమ్, వినయ్‌రెడ్డి, నరేందర్‌బాబు, ప్రమీలా కుమారి, వంశి తదితరులు ఆర్టీసి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, పెద్దల పట్ల గౌరవం, సమయస్ఫూర్తి అలవర్చుకోవాలి


విద్యార్థికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ సుందరరాజు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్2 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గుండ్లపోచంపల్లిలోని సెయింట్ ఆంథోని ఇంటర్నేషనల్ పాఠశాల 3వ వార్షికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్స వానికి నల్సార్ లా యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి, భారత్ క్యాథలిక్ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ మాథ్యూ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడు తూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, పెద్దల పట్ల గౌరవం, సమయ స్ఫూర్తి తదితర లక్షణాలను అలవరుచకోవాలన్నారు. అదే విధంగా సెల్‌ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు వారి పిల్లలతో ప్రతి రోజు కొంత సమయం కేటాయించి స్ఫూర్తి నింపాలన్నా రు. అనంతరం మాథ్యూ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుంచే విద్యాలయాల్లో నిర్వహిం చే సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, మన సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలన్నారు. విద్యార్థుల నాట్య, నాటక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబర్చినవిద్యార్థులు, ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందరరాజు, ప్రన్సిపల్ సరితా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఘనంగా ఆదివారం మట్టల ర్యాలీ


ఖానాపూర్ గ్రామంలో బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ర్యాలీలో పాల్గొన్న పుర ప్రముఖులు, సంఘ సభ్యులు

నార్సింగి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : గండిపేట మండల పరిధిలోని ఖానాపూర్‌లో బాప్టిస్టు చర్చి అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా ఆధ్వ ర్యంలో మట్టల ఆదివారం కార్యక్రమం ఘ నంగా జరిగింది. క్రైస్తవ సోదరులంతా కలిసి గ్రామంలో మట్టల ఆదివారం ర్యాలీని నిర్వహిం చారు. ఈ సందర్భంగా నర్సిహ్మా మాట్లాడు తూ మనుషుల పాపాలు పారదోలేందుకు ఏసుక్రీస్తు తన ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. క్రమం తప్పకుండా ఏసును ప్రార్థన చేస్తే తెలిసీ, తెలియక మనం చేసిన పాపాలను తొలగిస్తారని వివరించారు. మనస్ఫూర్తిగా నమ్మిన వారి కోర్కెలు తీరుస్తు, తన భక్తుల అభ్యున్నతికి మంచి మార్గంను చూపించే దేవుడు ఏసు ప్రభువు అని పేర్కొన్నారు. తోటి వారిని ప్రేమించి, సహాయం చేయాలని, ఆపదల్లో ఉంటే ఆదుకోవాలని ఏసుక్రీస్తు తన ప్రవచనాలలో సూచించారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు రెవరెండ్ మల్లెల ప్రభాకర్, రెవరెండ్ కె.డేవిడ్ ప్రకాశ్, చర్చికి వస్తున్న భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**హోంమంత్రి మహమ్మద్ అలీ**


ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమ్మద్ అలీ

మెహిదీపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : బడు గు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని హోంమంత్రి మహమ్మద్ అలీ అన్నారు. సంక్షే మ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే లా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని తెలిపారు. బిఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం గుడిమల్కాపూర్ మోహిని ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోంమం త్రి మహమ్మద్ అలీతో పాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమ వుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షే మ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. సమావేశంలో జియాగూడ గుడిమల్కాపూర్ డివిజన్‌ల మా జీ కార్పోరేటర్లు మిత్రక్రిష్ణ, బంగారిప్రకాష్ నాయకులు కావూరి వెంకటేష్, తూముకుంట అరుణ్‌కుమార్, శేఖర్‌రెడ్డి, శ్రీధర్‌సాగర్, అంబటి శ్రీనివాస్, ముత్యాలభాస్కర్, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేస్తే సహించేదిలేదు

అడ్డగుట్ట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతున్న ఆలోచన విధానాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. విశాఖ హక్కు పరిరక్షణ పోరాట సమితి ప్రతినిధులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తాము చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. లాభాల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేయడానికి కుట్రపన్నుతుందన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో ప్రతిభ కనబర్చాలి : కొంతం దీపిక


శిక్షణ పొందిన మహిళలను అభినందిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభకనబర్చాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కార్ఖాన ఎస్ఐ సుస్మితలు తెలిపారు. మహిళలు వివిధ రంగాలలో శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్యా, ఉద్యోగ రంగాలలో ఎదగాలన్నారు. అదే విధంగా ఆర్టిజం పిల్లలకు స్వతంత్రంగా ఎదిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్టిజం ఒకేషనల్ డైరెక్టర్ సౌమ్య, బిజెపి నాయకులు చిన్న వీరయ్య, రాములు, సాయి తదితరులు పాల్గొన్నారు.

### మంత్రముగ్ధులను చేసిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, అధ్యక్షుడు ఎస్.ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో 'కహో నా ప్యార్ హై','ఎన్నెన్నో జన్మలబంధం' పేరుతో నిర్వహించిన హిందీ, తెలుగు సినీ సంగీత విభావరి కార్యక్రమం మంత్రముగ్ధులను చేసింది.

## టిఆర్టీ, ఉల్లిగడ్డబస్తీ స్థానికులసమస్యలను పరిష్కరిస్తా

**కార్పొరేటర్ పావనీ వినయకుమార్**

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ లోని టిఆర్టీ, ఉల్లిగడ్డబస్తీలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ అన్నారు. ఆదివారం బిజెపి నగర నేత ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, సత్తిరెడ్డి, స్థానికులు సల్లావుద్దీన్, కేబుల్ రాజు, రవి, సంజయ్‌గౌడ్, పాపమ్మతో కలిసి నూతనంగా నిర్మించిన వీడీసీసీ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించి పరిశీలించారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న పైప్‌లైన్ దెబ్బతినడంతో డ్రైనేజీ నీరు ఓవర్‌ఫ్లోతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు కార్పొరేటర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి డీఈఈ సన్నీకి సూచనలిస్తూ వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే వాటర్‌బోర్డు మేనేజర్ కృష్ణమోహన్‌తో ఫోన్‌లో మ్యాన్‌హోల్ పైప్‌లైన్‌ను క్రమబద్ధీకరించాలని, ఓవర్‌ఫ్లో సమస్యను పరిష్కరించాలని సూచించారు.

## న్యాయ సేవలు మరింత విస్తృతం చేయాలి


హైకోర్టు అడ్వేకేట్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన పల్లే నాగేశ్వరరావును కలిసిన న్యాయవాదులు

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: తెలంగాణ హైకోర్టు అడ్వొకేట్ అసోసియేషన్ అధ్యక్షునిగా పల్లే నాగేశ్వరరావు విజయం సాధించారు. ఈ సందర్భంగా ట్రస్టేడ్ అడ్వొకేట్ అసోసియేషన్ ఎ.రాజారావు, జనరల్ సెక్రటరీ బి.సురేంద ర్‌కుమార్, ఉపాధ్యక్షులు శివకుమార్, కోశాధికారి నరేష్, జాయింట్ సెక్రటరీ నీరజ్‌ఠాకూర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్‌కుమార్‌ల బృందం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎ.రాజారావు, ఎ.సురేందర్‌లు మాట్లాడుతూ హైకోర్టులో విజయఢంకా మోగించడం గొప్ప విషయమన్నారు. ఈ అసోసియేషన్ ద్వారా న్యాయ సేవలు మరింత విస్తృతం చేయాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా న్యాయవాదుల సంక్షేమం కోసం పల్లే నాగేశ్వరరావు మరింత పాటు పడుతారన్నారు.


**వార్త CLASSIFIEDS** (VAARTHA CLASSIFIEDS)

**CHANGE OF NAME**

★ I, PRIYANKA DILIP SHAH, R/o, 3-6-128/1,Hyderguda,Himayath Nagar, Hyd Changed My Name As PRIYANKA SUGANDHI W/o.AKASH SUGANDHI.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**LOSS OF DOCUMENT**

నేను అనగా సుశీల్ కుమార్ అగర్వాల్ తండ్రి: రాజేందర్‌కుమార్ అగర్వాల్ నా వద్ద గల ఇంటికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ డి. అశోక్ తండ్రి డి. ఆశప్ప డాక్యుమెంట్ నెం. 5930/2014 తేదీ: 02.09.2014 S.R.O. రాజేంద్రనగర్ (H.No.8-1-173/5/70, Plot No.170/ Part, in Sy.No. 163/2, & 165/2, 144 Sq.Yards మైలార్దే వులపల్లి G.H. M.C రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా) పోయినది. దొరికిన వారు దయచేసి ఈ క్రింది నెంబర్‌కి సంప్రదించగలరు. **Ph: 9676692464.**

**J.SEETHA**
Advocate
# H.No. Plot No.92,
Balajinagar,
Ghatkesar, Medchal-
Malkajgiri District
**Ph: 9676692464.**

**LOSS OF DOCUMENT**

The general public are hereby informed that my client Kumudini Devi W/o Late Shyam Singh @ Chandradev Singh,R/o.H. No.9-3-121/122,Rezimental Bazaar Secunderabad,Lost her original Court Decree documents passed in OS No 212 of 1932 by Hon'ble District Judge ,Secunderabad, Original Memorandum of Family Partition and Original Copy of Partition Deed registered at District Registrar, Hyderabad vide File No 4494/E/ 2003.while travelling by auto on the way from Regimental Bazar to Bhoodevi Nagar,Alwal and at RTC Colony, Trimulgerry, Secunderabad on 29 March 2023 ,and she has also got lodged a police complaint at Tirumalagiry P.S , If anybody found that documents may misuse it therefore, the general Public are hereby informed not to deal with the said property with any person. In spite of this notice if anybody enters any transaction my Clients are not responsible for the same.

**SHIV SHANKER TIWARI,**
ADVOCATE
Address: #1-30-741,Shiva Nagar Colony, Kanajiguda,Trimulgerry, Secunderabad.500015,
**Ph:90300-51007**

**IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S.No.861 / 2022**

**BETWEEN**
STATE BANK OF INDIA
SMECC Center Hyderabad,
SBI Building, Opp: Slate The School,
Chapel Road, Gunfoundry,
Abids, Hyderabad-500001
...... **Plaintiff**

**And.**
**Mr. VEMULA PRAKASH**
..... **Defendant**

To
**Mr.VEMULA PRAKASH**
S/o.Sri Swamy
R/o. H.No.1-79, Edulabad Village,
Ghatkesar Mandal, Ghatkesar,
Medchal-Malkajgiri District-501301

Please take notice that the above mentioned plaintiff has filed the above mentioned suit against you for recovery of the suit amount of **Rs. 6,12,409-00** Ps and as you have been avoiding to receive the summons and the same could not be served on you, the Hon'ble court has ordered to issue the notice through paper publication as substituted service. Therefore you are hereby summoned to appear before the above mentioned Hon'ble court on **10-04-2023 at 10-30 A.M** either in person or through an advocate. If you fail to appear on the day and time mentioned herein, the case will be heard and decided EXPARTE .

By Order Of The Court
Hyderabad , Dt. 31-03-2023
**Sd/- Y.VENKATARAMANA**
**Y.V.SUBRAHMANYAM**
Counsel for Plaintiff

# ప్రజల సంక్షేమమే విధానంగా కేసీఆర్ పాలన : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## మతతత్వ విద్వేషాలతో ప్రజల మధ్య కార్చిచ్చు పెట్టి రాజకీయం చేస్తున్న బిజెపి



ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ నియోజకవర్గం బి.ఎన్. రెడ్డి.నగర్ డివిజన్‌లోని ఎస్.కె.డి.గ్రౌండ్స్‌లో డివిజన్ భారాస అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బుగ్గారపు దయనంద్ గుప్తా విచ్చేసారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అబివృద్దే మా నినాదాంగా ప్రజల సంక్షేమమే మా విధానంగా కేసీఆర్ పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైతే చట్టాలను మార్చి సమస్యలు పరిష్కరించాలని, అది భారాస పాలనతో సాధ్యమైందని తెలిపారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ విజన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అదే విధంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. త్వరలో సవరణలతో కూడిన 118 జీ.ఓ.ను తెస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చామన్నారు. ఆస్తిపన్ను తగ్గింపు, రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం, చెరువుల సుందరికారణ వంటి హామీలు నెరవేర్చామని తెలిపారు. నియోజకవర్గపరిధిలో ఉన్న పార్కులు దేశంలో ఎక్కడ లేవని తెలిపారు. 3 వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారితో పాటు సాగర్ హైవే, ఇన్నర్ రింగ్ రోడ్డులలో ట్రాఫిక్‌చిక్కులకు చెక్‌పెడుతూ, దాదాపు 658 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించి ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీర్చిదిద్దామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో భారాస జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవరం నర్సింహారావు, సుమన్ గౌడ్, అనిల్ చౌదరి, బుచ్చిరెడ్డి, కొంగర మహేష్, శివశంకర్, రమేష్ నాయుడు, కాజా శ్రీనివాస్, నరేందర్ గౌడ్, సువర్ణ రెడ్డి, నిర్మల, తిరుమలేష్, సతీష్ చౌదరి, పలువురు నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, కార్యకర్తలు, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**భావితరాలకు బాసటగా అభివృద్ధి చేస్తాం: సుధీర్‌రెడ్డి**

**మన్సూరాబాద్, ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో మత తత్వ విద్వేషాలతో ప్రజల మధ్య కార్చిచ్చు పెట్టి ఆ మంటలతో రాజకీయం చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. మన్సూరాబాద్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి నాయకులు,కార్యకర్తలతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ నగరంలోనే ఎక్కడా లేని విధంగా ఎల్‌బి నగర్ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఆటో నగర్ డంపింగ్ యార్డు స్థలంలో ఎక్కడా లేని విదంగా పార్కును అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అదేవిదంగా బస్ టెర్మినల్ సైతం నిర్మించి తన సత్తా చాటుతామని పేర్కొన్నారు. బిజెపి రాజకీయ లబ్ధికోసం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా మ్యానిఫెస్టులు పెడుతూ పైకి మాత్రం హిందుత్వం అంటూ ప్రజలను మోసం చేస్తుందని, దీనిని ప్రజలు గమనించాలన్నారు. దమ్ముంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఒక్క మెడికల్ కాలేజ్ రాష్ట్రానికి ఇప్పించాలని డిమాండ్ చేశారు. తాము ఎన్నికలకోసం పని చేయమని, కేవలం భావితరాలకు మంచి భవిష్యత్‌ను ఇవ్వాలనే ఉద్దేశంతో నేటినుండే నగరాభివృద్ధికోసం పాటుపడుతామన్నారు. కార్యక్రమానికి ముందు డివిజన్ మాజీ ఆధ్యక్షుడు చుక్కమెట్టు శ్రీకాంత్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి బొగ్గారపు దయానంద్, హనుమాన్ టెంపుల్ చైర్మన్ ఈశ్వరమ్మయాదవ్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు టంగుటూరి నాగరాజు, కొసనం ధనలక్ష్మీ, గుంతకండ్ల రాజశేఖర్‌రెడ్డి, జగదీష్‌యాదవ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రుద్రాల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో మహిళల చేరిక



మల్‌రెడ్డి రాంరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మహిళలు

**సైదాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి సమక్షంలో పలు పార్టీలకు చెందిన మహిళా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చమురు, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువత మద్దతుగా నిలవాలని రాంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, నాయకులు లింగాల కిషోర్ గౌడ్, మల్లారపు శ్రీనివాసరావు, మతీన్ షరీఫ్, సురేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, యాదగిరి, కిరణ్, శివ, రాము యాదవ్, యాదమ్మ, అనిత, సరిత, సౌమ్యరెడ్డి, అలివేలు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తేవాలి



ఐక్యత చాటుతున్న నర్సింహారెడ్డి, పారిజాత, భాస్కర్‌రెడ్డి, జంగారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తేవడానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలోని కీలకమైన బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ లోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జడ్పీ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పక్ష నాయకుడు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, నేనావత్ బాలు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు గట్టు బాలకృష్ణ, నవారు మల్లారెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన : బేతి



ఒపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ గీత

**ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో రూ.పదిన్నర లక్షల వ్యయంతో చేపడుతున్న ఒపెన్ జిమ్ పనులకు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల సమన్యాయం జరుగుతుందన్నారు. ప్రణాళికబద్ధంగా డివిజన్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో అన్ని ప్రాంతాల్లో ఒపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. డివిజన్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బిఆర్‌ఎస్ నాయకులు బద్దం భాస్కర్‌రెడ్డి, బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, పిట్టల నరేష్, కొంపల్లి రవీందర్, రాజు, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, పండ్ల కిషన్‌గౌడ్, నారాయణరెడ్డి, అశోక్‌చారి, అబ్బూబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

**వనస్థలిపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతి సందర్భంగా హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలో హస్తినాపురండివిజన్ నందనవనం కాలనీ గౌడ సంఘం అధ్యక్షులు జువ్వగాని రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోల్కొండకోటతో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమా రు 32కోటలను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్నీ అందిం చిన గొప్ప చక్రవర్తి పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కృష్ణ, శ్రీశైలం, పందాల రాజశేఖర్‌గౌడ్, కపురానాయక్ , దర్గా శ్రీను, పనస యాదగిరి గౌడ్, విష్ణు గౌడ్, మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేణుకనగర్ ప్రధాన రోడ్డు నిర్మించాలని వినతి

**జవహర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 2వడివిజన్ రేణుకనగర్ ప్రధాన రోడ్డు విషయంలో అడ్డుపడుతున్న వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజెపి అధ్యక్షులు రంగుల శంకర్ అదివారం కాప్రా తహశిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో యేళ్ళనుండి కార్మికనగర్, రేణుకనగర్‌లో నివాసముంటున్న ప్రజలు ప్రధాన రహదారి లేక ఇబ్బందుల ఎదురు ్కంటున్నారని, ప్రధాన రహదారికి కనెక్టివిటిరోడ్డు నిర్మాణ విషయంలో పలువురు అడ్డుపడుతన్నారనే అరోపణలు సైతం వస్తున్నాయి. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి కనెక్టివిటి రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, శ్రీరామ్, శివ, శ్రీనివాస్, మడికొండ విన య్, ఊర్మిళ, రఫియా బేగం, శ్రీరామ్, రేణుక, పద్మమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో చలివేంద్రాలు దోహదం చేస్తాయి : కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి..

**జవహర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** వేసవి కాలంలో చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అదివారం డివిజన్ పరిధిలోని యాప్రాల్ భగత్ సింగ్ నగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల బాలుర హాస్టల్ వద్ద టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వేసవి కాలంలో పాదాచారులు, వాహనదారులు, ప్రయాణీకులకోసం చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్‌కుమార్, రమేష్, శ్రీధర్, సుదర్శన్, ప్రభాకరన్, సన్నీ, ముఖేష్ పాల్గొన్నారు.

## ఉస్మాన్‌నగర్ ముంపు బాధితుల సమస్యలు తీర్చాలి : అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీపరిధిలో బురాన్‌ఖాన్‌చెరువు ముంపుబాధితులైన ఉస్మాన్‌నగర్ వాసుల సమస్యలు తీర్చాలని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంజాన్ నెల నేపథ్యంలో ఉస్మాన్‌నగర్ ముంపు బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జరిగిన ధర్నాకు ఆయన హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు మూడేళ్లనుండి ఉస్మాన్‌నగర్‌తో పాటు సమీపకాలనీవాసులు ముంపు సమస్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి సమస్యలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అహ్మద్ బామ్, రషీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 'యు టర్న్' ఏర్పాటు చేయాలి : సామ

**సైదాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నుండి యు టర్న్ లేకపోవడంతో లింగోజిగూడ డివిజన్ ఎస్‌బిహెచ్ కాలనీ ఫేజ్-1,2,3, శాతవాహన నగర్, కాకతీయ కాలనీ, మైత్రినగర్, సౌభాగ్యనగర్, కృష్ణానగర్, శివపురి కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే యు టర్న్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఎల్‌బినగర్ ట్రాఫిక్ డిసిపికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగోలు కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రాచమల విజయ్‌భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ ం రాజు, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు రామేశ్వర్, చారి, వెంకటిచారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును నిర్మించాలని మంత్రి సబితాఇంద్రారెడ్డికి బిజెపి నేత వినతి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో శిథిలావస్థలో ఉన్న లెనిన్‌నగర్ శివాలయం రోడ్డును నిర్మించాలని రాష్ట్ర బిజెపి దళితమోర్చా నాయకుడు చవ్వ శ్రవణ్‌కుమార్ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం మంత్రిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు అధ్వాన్నంగా మారిందనీ దీంతో స్థానిక ఐదు డివిజన్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో కొత్త రోడ్డును నిర్మించాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పేదలు అధికంగా నివసించే 34 డివిజన్ అభివృద్ధి కోసం రూ.1.50 కోట్లు కేటాయించాలని కోరారు.

# కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష : మంత్రి సబితారెడ్డి




బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** తెలంగాణలో సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని కాపాడుకోవాలనీ లేని పక్షంలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలాగా అవుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ చప్పిడి అడవిరెడ్డి గార్డెన్స్‌లో బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్‌నుకాదని పాలన ఎవరికి ఇచ్చినా రాష్ట్రం అధోగతి అవుతుందని, కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాల ద్వారా ప్రజలకు మరింత చేరువవుతున్నామని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు గుర్తుంచుకునే విధంగా అభివృద్ధి, ప్రజా సంక్షేమం చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సహకరిస్తున్న సిఎం కెసిఆర్‌కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకుడు చప్పిడి సంతోష్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, రామిడి కవితా రాంరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్‌కె ఖలీల్ పాష, మాజీ వార్డు సభ్యులు రామిడి తూఫాన్‌రెడ్డి, లగ్గాల సంజీవలతో పాటు కుంచ నాగేందర్‌గౌడ్, మల్లారి శ్రీపాల్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ, సరిత, శివానీరెడ్డి, మణెమ్మ, భారతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చాలి

**సైదాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మమత అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ సుబ్రమణ్యంనగర్ కాలనీ పార్కులో జరిగిన బూత్ కార్యవర్గ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డితో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలంటే బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమ ంలో సుభాష్ చందర్జీ, దశరథలక్ష్మి, నాయకులు వీరేందర్‌రాబు, అమర్నాథ్‌రెడ్డి, రేణుక ముదిరాజ్, రమాదేవి, శాలిని, జమున తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కృషి : కార్పొరేటర్ షాహిద్

**మలక్‌పేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని చావుని డివిజన్ కార్పొరేటర్ సాలం షాహిద్ పేర్కొన్నారు. చావునిలోని తన కార్యాలయంవద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు పేద ప్రజలకు ఆయన నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సుమారు 200ల మంది పేద ప్రజలకు నిత్యావసర వస్తువులను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. పండుగలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. డివిజన్‌లో నిత్యం పర్యటిస్తూ వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

## నేడు ఉప్పల్‌లో బిజెపి దళిత సింహ గర్జన

**ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** బిజెపి దళిత మోర్చ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ చౌరస్తాలో దగాపడ్డ దళితుల సింహగర్జన నిర్వహిస్తున్నట్లు బిజెపి దళిత మోర్చ అర్బన్ జిల్లా కార్యదర్శి ఏసూరి యాదగిరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో అర్హులైన దళితులందరికి దళితబంధు అందజేయాలని, దళితబంధు బిఆర్‌ఎస్ కార్యకర్తలకు మాత్రమే కాకుండా ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ తాళ్లపల్లి లింగం, జిల్లా కార్యదర్శి శామీర్‌పేట చంద్రయ్య, ఉప్పల్ దళిత మోర్చ అధ్యక్షులు దువ్వాల రమేష్, జ్యోతి, నాయకులు మీసాల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే బేతి



ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిమిదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ విజయం సాధించి మూడోసారి అధికారం చేపడుతుందన్నారు. పార్టీబలోపేతానికి కార్యకర్తలే కీలకమని, కార్యకర్తలకు తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడూరి శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డి, అరటికాయల భాస్కర్, లేతాకుల రఘుపతిరెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్,భాస్కర్‌రెడ్డి, మేకల మధుసూధన్‌రెడ్డి, చింతల నరసింహారెడ్డి, మస్క సుధాకర్, గొరిగె ఐలేష్, జహంగీర్, సత్యపాల్‌రెడ్డి, మైసయ్య, రత్నాకర్‌రెడ్డి, అనితారెడ్డి, రాణిరెడ్డి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం తెలంగాణ : సుధీర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుదీర్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ టిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, డివిజన్ బారాస అధ్యక్షులు శ్రీశైలంయాదవ్ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రజాసంక్షేమపథకాలు ప్రవేశపెడుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక లక్ష్యయంతో ముందుకు సాగుతుందన్నారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో జరిగిన అభివృద్ధితో రూపురేఖలు మారిపోయాయన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి ఎల్బీనగర్లో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయనంద్, బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, ప్రేమ్‌నాథ్‌గౌడ్, రమేష్‌ముదిరాజ్, రమణారెడ్డి, మల్లిక, ఆనంద్‌గౌడ్, బాలాగౌడ్, రవిచారి, గండి సన్ని, శైలజ, విజయలక్ష్మి, ప్రతిక్ పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు



మినీ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం వసుమతి వరకల శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక కౌతం, దశావతార శబ్దం, జతి స్వరం, బ్రహ్మాంజలి, కృష్ణంకలయ సకి,జనుత శబ్దం, సరస్వతిస్తుతి, మహాగణపతిమ్, పుష్పాంజలి, రామదాసు కీర్తన, అన్నమాచార్య కీర్తన, శివగంగ నృత్య రూపకం తదితర అంశాలను ప్రదర్శించారు. కళాకారులు చైత్ర, శ్రేయ, వైష్ణవి, ప్రణతి, కృష్ణసాయి, లక్ష్మి సుమేద, యోషిక బిందు తదితరులు తమ ప్రదర్శనలో ఆకట్టుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వాహకులు తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి : మల్‌రెడ్డి రంగారెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ పరిధిలో హత్ సే హత్ జోడోపాదయాత్ర తుర్కయంజాల్ మున్సిపాలిటీ 24వ వార్డు వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జోడో యాత్రలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు ఇంజాపూర్ నిర్వహించిన యాత్ర, సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి, శేఖర్‌గౌడ్, (మామ) కౌన్సిలర్లు నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదివారం మాట్లాడుతూ ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలంటే రాబోయే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం ఇంజాపూర్‌లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిలర్లు బొక్క రవీందర్‌రెడ్డి, అనిత చంద్రశేఖర్‌రెడ్డి, కవితశేఖర్‌గౌడ్, మేతరి అనురాధదర్శన్, కోండ్రు మల్లేష్, నక్క శివలింగంగౌడ్, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞాన నిధి : ఎమ్మెల్యే బేతి



గ్రంథాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ ప్రబుదాస్

**కుషాయిగూడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** గ్రంథాలయాలు యువతకు జ్ఞాన నిధి అని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్ ఎస్ బి కాలనీ డివిజన్ మంగాపురం కాలనీలో సంక్షేమ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రబుదాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిరకాల పుస్తకాలు అందుబాటులో ఉంచేందుకు కృషి చేయాలని విద్యార్థులు ప్రజలు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ నాయకులు అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శివ, సోములు, శ్రీనివాస్‌గౌడ్, రామ్మోహన్, వెంకటరెడ్డి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థాయిని చేరుకోవాలి : కరస్పాండెంట్ సుభాష్‌గౌడ్



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న కరస్పాండెంట్ సుభాష్‌గౌడ్

**మలక్‌పేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** విద్యార్థులు అంకితభావంతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని మలక్‌పేటలోని శ్రీ వాణి విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎం.సుభాష్‌గౌడ్ పేర్కొన్నారు. కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపకబృందంతో పాఠ్యాంశాలను బోధిస్తూ వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. తమ విద్యా సంస్థలో విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు.

## ఎమ్మెల్యే చొరవతోనే లబ్ధి చేకూరింది

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చొరవతోనే తమకు పట్టాలు లభించాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకోసం 58 జీవో జారీ చేసి పట్టాలు ఇవ్వడంతో చైతన్యపురి డివిజన్ న్యూఇందిరానగర్ కాలనీ వాసులు సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజలకు పట్టాలు రావడానికి సహకరించిన బిఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డిని, డివిజన్ అధ్యక్షులు తోట మహేష్‌యాదవ్‌లను లబ్ధిదారులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేష్, వైస్‌ప్రెసిడెంట్ కరుణాకర్, నర్సింహా, శివ, వెంకట్, నాయకులు కృష్ణ, జలంధర్ పాల్గొన్నారు.

## చంపాపేట చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

**సైదాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని మీర్‌పేట కార్పొరేషన్ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి అన్నారు. బైగళ్ల బాబయ్య, పోచమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు బైగళ్ల రవీందర్ ఆధ్వర్యంలో చంపాపేట చౌరాస్తలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీకార్పొరేటర్ సామ రమణారెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గత 12 సంవత్సరాలుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి యాదగిరి, ఆరె కృష్ణ, ఈశ్వర్ గుప్తా, గోపాల్, అర్జున్, మల్లేష్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.